
andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.4, కనిష్ఠం 20.7



కామారెడ్డి

జిల్లా వార్తలు

5

శనివారం 19 జూలై 2025

ఎల్లాపూర్ తండాలో వైద్యపరీక్షలు

రాజంపేట, జూలై 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లాపూర్ తండాలో శుక్రవారం గ్రామస్థులకు వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యులు వినయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వ్యాధుల గురించి తెలుసుకుని పలు వ్యాధులకు గురైన రోగులకు రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. రోగులకు కావాల్సిన మందులు అందజేసి ఆరోగ్య పట్ల పలు జాగ్రత్తలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.



భిక్కనూరులో కురుస్తున్న వర్షం

భిక్కనూరులో భారీ వర్షం

భిక్కనూరు, జూలై 18(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండల కేంద్రంతో పాటుగా మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం సుమారు గంటకు పైగా భారీ వర్షం కురిసింది. దాదాపు 6:30 గంటలకు ప్రారంభమైన ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ఎడతెరిపి లేకుండా గంటకు పైగా కురిసింది. ఈ వర్షాకాలంలో ఇదే పెద్ద వర్షం కాగా రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వర్షం కారణంగా రోడ్లన్ని నిర్మానుషంగా మారాయి. కాగా ఇప్పటివరకు సరైనా వర్షాలు లేక మండలంలోని చెరువులు, కుంటల్లో నీరు అడుగంటిపోతున్నాయి.



బోనాలను ఊరేగింపుగా తీసుకుని వచ్చిన కార్మికులు

బోనాలు తీసిన మున్సిపల్ కార్మికులు

కామారెడ్డి టౌన్, జూలై 18(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్మికులు శుక్రవారం ఓరియంటల్ పాఠశాల ప్రాంగణం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు బోనాలు తీశారు. డప్పుచప్పుళ్లతో బోనాలను ఊరేగింపుగా తీసుకుని వచ్చి కార్యాలయ ప్రాంగణంలో గల అమ్మవారికి సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి మేలు చేకూర్చే విధంగా పారిశుధ్య పనులు చేపడుతున్న కార్మికుల ఆరోగ్యాలను కాపాడాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.



దోమకొండలో బేస్మిట్ లెవల్‌లో ఉన్న ఇందిరమ్మ ఇల్లు



బిచ్కుందలో ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్న దృశ్యం

ఇందిరమ్మ ఇళ్లకు..

ఉచిత ఇసుక కష్టాలు!

కామారెడ్డి, జూలై 18(ఆంధ్రజ్యోతి):

- కామారెడ్డి, ఎల్లారెడ్డిలో ఇసుక కొరత
- పర్మిట్లు ఇస్తున్నా వాగుల్లో లభ్యం కాని ఇసుక
- ఇళ్ల నిర్మాణాలకు ఇసుక భారం
- ఇసుక దొరుకక ముందుకు సాగని నిర్మాణ పనులు
- ప్రైవేట్‌గా అధిక ధరకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి
- ఇదే అదనుగా భావిస్తున్న వ్యాపారులు అమాంతంగా ధరను పెంచేస్తున్నారు
- టన్ను ఇసుక రూ.2500లకు కొనుగోలు
- మంజీరాలో ఇచ్చే పర్మిట్‌లు జుక్కల్, బాన్సువాడకే పరిమితం
- ఇక్కడ సైతం ట్రాన్స్‌పోర్టు చార్జీల పేరిట దోపిడీ

రాష్ట్ర ప్రభుత్వం పేదోడి సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారం ఒక అడుగు ముందుకు.. మూడడుగులు వెనక్కి. అనే చందంగా మారింది. ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి మెటీరియల్ ధరల భారం కాగా ప్రభుత్వం ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తామని చెప్పిన కొన్ని ప్రాంతాల్లో ఇసుక లభ్యత లేకపోవడంతో ఆ హామీ ఉత్తదిగానే మారుతోంది. ఇళ్ల నిర్మాణాల కోసం లబ్ధిదారులకు ఇసుక కష్టాలు తప్పడం లేదు. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఇసుక కొరత నెలకొంటుంది. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇసుకకు అధికారులు పర్మిట్‌లు ఇస్తున్నా స్థానిక వాగుల్లో ఇసుక లభ్యం కాకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దిక్కుతోచక చివరకు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తూ ఇసుకను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఎదురవుతుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయంలో సగం డబ్బులు ఇసుకకే ఖర్చు అవుతుందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

ఇళ్ల నిర్మాణాల కోసం ఇసుకకు పర్మిట్లు

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలకు మొదటి విడత కింద మొత్తం 11,616 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఒక్కో నియోజకవర్గానికి 3,500ల చొప్పున ఇళ్లు మంజూరయ్యాయి. కామారెడ్డి నియోజకవర్గంలో 3,419 ఇళ్లు మంజూరు కాగా ఇందులో గ్రౌండెడ్ 1,942, బేస్మిట్ లెవల్ 367, వాల్ లెవల్ 17, రూఫ్‌కాస్ట్ 5 పూర్తి కాగా బ్యాలెన్స్ 81 ఉన్నాయి. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 3,500 ఇళ్లు మంజూరు కాగా ఇందులో గ్రౌండెడ్ 1,851, బేస్మిట్ లెవల్ 290, వాల్‌లెవల్ 32, రూఫ్‌కాస్ట్ 5 పూర్తి అయ్యాయి. జుక్కల్ నియోజకవర్గంలో 3,178 ఇళ్లు మంజూరు కాగా ఇందులో గ్రౌండెడ్ 1,160, బేస్మిట్ లెవల్ 275, వాల్‌లెవల్ 13, రూఫ్‌కాస్ట్ 14 పూర్తికాగా బ్యాలెన్స్ 322 ఉన్నాయి.బాన్సువాడ నియోజకవర్గంలో 1,650 మాత్రమే టార్గెట్ ఉండగా ఇందులో 1,519 ఇళ్లు మంజూరు కాగా గ్రౌండెడ్ 480, బేస్మిట్ లెవల్ 69, వాల్‌లెవల్ 3, రూఫ్‌కాస్ట్ 6 పూర్తి కాగా బ్యాలెన్స్ 131 ఉన్నాయి. అయితే ఇళ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తోంది. ఒక ఇంటి నిర్మాణానికి 10 ట్రాక్టర్ల ఇసుక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. జిల్లాలో ఆయా వాగుల్లో ఇసుక నిల్వలు ఉంటే స్థానికంగా పంచాయతీ సెక్రెటరీ, ఎంపీడీవో తహసీల్దార్‌లు ఇసుక కోసం పర్మిట్లు ఇస్తున్నారు.

ఉచిత ఇసుక ఉన్నా రవాణా చార్జీల భారం

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కోసం ఉచితంగా ఇసుకను ఇవ్వాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 11,599 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా ఇందులో 5 వేల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఈ ఇళ్ల నిర్మాణాల కోసం కామారెడ్డి జిల్లాలో మంజీరా నదితో పాటు మరికొన్ని వాగుల్లో ఇసుక తవ్వకాల కోసం రెవెన్యూ, మైనింగ్ అధికారులు అనుమతులు ఇస్తున్నారు. లబ్ధిదారులు సమీపంలోని వాగుల నుంచి ఇసుక తెచ్చుకోవడానికి రెవెన్యూ శాఖ అధికారులు వే బిల్లులు జారీ చేస్తున్నారు. ప్రధానంగా బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గ పరిధిలో మంజీరా నది ఉండడంతో ఈ నది నుంచి ఇసుక అనుమతులు జారీ అవుతున్నాయి. బిచ్కుంద మండలంలోని పుల్కల్, షెట్లూర్, హస్గుల్, బీర్కూర్ మండలంలోని చించోలి, బరంగ్‌ఎడ్గి, కిష్టాపూర్, బీర్కూర్ రీచ్‌ల నుంచి లబ్ధిదారులు ఇసుక తీసుకెళ్లడానికి పర్మిట్‌లు ఇస్తున్నారు. అయితే బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గంలో మాత్రమే లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక లభ్యమవుతోంది. ఇక్కడ లబ్ధిదారులకు ఇసుక తీసుకెళ్లేందుకు ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు మోపేడవుతున్నాయి. ఒక్కో ప్రాంతానికి ఒక్కో విధంగా అధికారులు ట్రాన్స్‌పోర్టు చార్జీలను నిర్ధారించారు. బిచ్కుంద మండలంలో ఇసుక తీసుకెళ్లేందుకు ఒక్కో ట్రాక్టర్‌లో రూ.2500లు, జుక్కల్, మద్నూర్, పెద్దకొడ్ఎగల్, పిట్లం మండలానికి రూ.3,500లు,

(మిగతా 8వ పేజీలో)

తగ్గుతున్న పెసర సాగు

- వర్షాభావం, దిగుబడి తగ్గడం కారణాలు
- ఈ సీజన్‌లో 1250 ఎకరాల్లోనే సాగు



7

రోడ్లు పాడవుతున్నా పట్టించుకోరా?

- రాత్రి మొరం.. పగలు కేజీవీల్ ట్రాక్టర్లతో రోడ్లు ధ్వంసం
- రహదారిపై బురద, దుమ్ముతో స్థానికులకు ఇబ్బందులు



7



స్కూల్ తండాలో ఆవు చనిపోయిన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పెద్దపులి కోసం అటవీ అధికారుల గాలింపు

రామారెడ్డి, జూలై 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని స్కూల్ తండాలో గత శనివారం పెద్దపులి ఆవుపై దాడి చేసి తినివేయగా అటవీ అధికారులు శుక్రవారం పెద్దపులి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఫారెస్ట్ అధికారి నిఖితా, కామారెడ్డి డివిజన్ డీఎస్పీ బి. చైతన్యరెడ్డి ఆవు చనిపోయిన స్థలానికి చేరుకుని పరిశీలించారు. దీంతో ఫారెస్టు అధికారులు జిల్లాలోని రామారెడ్డి మండలంతో పాటు మాచారెడ్డి, నిజామాబాద్ జిల్లా సిరికొండ, ధర్పల్లి తదితర మండలాల్లో అడవుల్లో పులి జాడ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. పులిజాడ తెలిసే వరకు ముమ్మర గాలింపు చర్యలు చేపడుతామని ఎఫ్ఆర్‌వో దివ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ రమణ, పలు శాఖల అధికారులు, పోలీసులు, ఫారెస్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న పోచారం

ప్రభుత్వం పేదలకు బాసటగా నిలుస్తోంది

- ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ టౌన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు బాసటగా నిలుస్తోందని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 66 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 23లక్షల 25వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ గ్రామీణ మండలంలో 12 మందికి రూ.3లక్షల 39వేల 500 , బాన్సువాడ మున్సిపాలిటీలో 13 మందికి రూ.6లక్షల 3వేలు, బీర్కూర్ మండలంలో ఇద్దరికి రూ.45 వేలు, నసురుల్లాబాద్ మండలంలో 8 మందికి రూ.2లక్షల 47వేలు, మోస్రా మండలంలో ఒక్కరికి రూ.38 వేలు, చందూర్ మండలంలో 5 గురికి రూ.1లక్ష 67 వేలు, వర్ని మండలంలో 6 మందికి రూ.2 లక్షల 69వేల 500, రుద్రూర్ మండలంలో ఒక్కరికి రూ.11వేలు, కోటగిరి మండలంలో 9 మందికి రూ. 3లక్షల 31వేల 500, పోతంగల్ మండలంలో 8 మందికి రూ.2లక్షల 14 వేల చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిదులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులున్నారు.

నేడు కొత్త రేషన్‌కార్డుల పంపిణీ

బిచ్కుంద, జూలై 18(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చిన కొత్త రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమను శనివారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు బిచ్కుందలో పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. ఉదయం 12 గంటలకు శాంతి మున్నూరుకాపు కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

బీర్కూర్‌కి 215 కొత్త రేషన్ కార్డుల మంజూరు

బీర్కూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలంలో 215 కొత్తగా రేషన్ కార్డులు మంజూరు అయినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. కొత్త రేషన్‌కార్డుల కోసం వందలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. అయితే అధికారులు క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేపట్టి ఆ లిస్టను ప్రభుత్వానికి పంపించారు. ప్రభుత్వం 215 కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసింది. దామరంచలో 40, వీరాపూర్ 20, రైతునగర్‌లో 9, కిష్టాపూర్‌లో 22, తిమ్మాపూర్‌లో 12, చించోలిలో 10, బీర్కూర్‌లో 76, బరంగేడ్గిలో 15, బైరాపూర్‌లో 11 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరయ్యాయి. శనివారం బాన్సువాడ పట్టణంలోని సంఘం భవనంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు.

భవిష్యత్ తరాల భద్రతకు పచ్చదనం అవసరం



లింగంపేటలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

లింగంపేట, జులై 18 (ఆంధ్రజ్యోతి) : భవిష్యత్ తరాల భద్రతకు పచ్చదనం అవసరమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ అన్నారు. ఆయన శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలోని ఫారెస్ట్ బీట్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొక్కలతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందని ఆయన తెలియజేశారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఆయన సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని జీఎస్ఆర్ గార్డెన్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ స్థాయి మహిళా శక్తి సంబరాలలో పాల్గొని మాట్లాడారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, సెర్ఫ్ డైరెక్టర్ గోపాల్‌రావు, డీఆర్‌డీఓ సురేందర్, అడిషనల్ ఏపీడీ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత, వైస్ చైర్మన్ రాజు, సహకార సంఘం చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఏపీఎం శ్రీనివాస్, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు నారాగౌడ్, నాయకులు అశోక్, వాహబ్, ఏదుల్, బాలకిషన్, కౌడ రవి, ఎల్లమయ్య, సాయికుమార్, గంగారెడ్డి, లతో పాటు నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే మదన్‌మోహన్

మృతుల కుటుంబాలను పరామర్శ

ఎల్లారెడ్డి రూరల్: ఎల్లారెడ్డి మండలంలోని సబ్దల్‌పూర్ గ్రామానికి చెందిన బయ్యని నవీన్ అనే యువకుడు ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు శుక్రవారం మృతుడి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నవీన్ చిన్నవయసులోనే మరణించడం బాధకరమని, అతడి కుటుంబసభ్యులను అన్నివిధాలుగా ఆదుకుంటామని హమీ ఇచ్చారు. అనంతరం మండలంలోని తిమ్మాపూర్‌తాండాకు చెందిన నేనావత్ రవికుమార్ విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా అతడి ఇంటికి సాయంత్రం వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుటుంబాన్ని ప్రభుత్వపరంగా దుకుంటామని ఆయన హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు కకురుమ సాయిబాబా, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన రేషన్ కార్డుల పంపిణీ

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఎల్లారెడ్డి, నాగిరెడిపేట్. లింగంపేట్, గాంధారి మండలాలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాయిబాబా, నారాగౌడ్, శ్రీధర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత రెడ్డి, పరమేష్, నాయకులు విద్యాసాగర్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో హాజరు శాతం తగ్గకుండా చూడాలి

ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి ఒడ్డెన్న

మద్నూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా విద్యార్థులకు ఫోన్లు చేసి కళాశాలకు వచ్చేలా కౌన్సెలింగ్ నిర్వహించి వారు చదువుకునేలా ప్రోత్సహించాలని ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి ఒడ్డెన్న అధ్యాపకులకు సూచించారు. శుక్రవారం మద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు తమ సబ్జెక్టులో ఉన్న సమస్యలను అధ్యాపకులతో చర్చించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో పదవ తరగతి పాసైన విద్యార్థులు దగ్గరలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ఈనెల 31 వరకు తీసుకోవాలని సూచించారు. కళాశాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

అడ్మిషన్ల సంఖ్య పెంచాలి

నిజాంసాగర్: నిజాంసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య 120కి పెంచాలని ఇంటర్ మీడియట్ ప్రత్యేక అధికారి ఒడ్డెన్న తెలిపారు. శుక్రవారం నిజాంసాగర్ కళాశాలను పర్యవేక్షించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ కళాశాలలో గణితం, సామాన్య సబ్జెక్టులు ఎలా జరుగుతున్నాయని ఆయన పిల్లలను అడిగి తెలుసుకున్నారు.



మద్నూర్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న ఒడ్డెన్న

23న కామారెడ్డిలో జాబ్‌మేళా

కామారెడ్డి టౌన్, జూలై 18(ఆంధ్రజ్యోతి):కామారెడ్డిలోని ప్రముఖ వరుణ్ మోటార్స్‌లో రిలేషన్ షిప్ మేనేజర్ పోస్టులకు ఈనెల 23న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి మలయ్య తెలిపారు. ఈ పోస్టుకు ఐటీఐ డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్‌లు, ఎస్ఎస్‌సీ పాస్/ఫెయిల్ అయిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. రూ.13000 -రూ.16000లవరకు జీతం, ఇన్సెన్‌టివ్, బీ-టెక్/డిప్లొమా, మెకానిక్/ఆటోమొబైల్ ఏదైన డిగ్రీ/ ఎంబీఏ రూ.17000-20000ల జీతం, ఇన్సెన్‌టివ్ అందించబడునని తెలిపారు. 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయస్సు కలిగి ఉండవలేనని తెలిపారు. ఇంటర్వ్యూకు హజరయ్యే వారు బయోడేటాతో పాటు విద్యార్హత సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, ఫోటోలతో హజరుకావాలని తెలిపారు. మరింత సమాచారం కోసం 99856 78292, 76719 74009 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలి

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టి ప్రజలు రోగాల పాలుకాకుండా చూడాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో వివిధ పనులను పరిశీలించారు. అమృత్ పథకంలో భాగంగా నిర్మాణం చేస్తున్న పైపులైన్ పనులను కళాభారతీ వద్ద సంబంధిత పబ్లిక్‌హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ కమీషనర్, మెగాసంస్థతో కలిసి పర్యవేక్షించారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల నీటిలైన్‌ను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. కొత్త బస్టాండ్ వద్ద గల డ్రైనేజీ పూడిక తీయు కార్యక్రమాన్ని పరిశీలించి పూడికనుండి తీసిన వ్యర్థాన్ని వెంటనే అక్కడ నుండి తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించి అక్కడ సిబ్బంది హజరు, విద్యార్థుల హజరు పరిశీలించారు. అనంతరం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో డీఈవో రాజు, ఎంఈవో ఎల్లయ్య, మున్సిపల్ కమీషనర్ రాజేందర్‌రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి, ఎంపీడీవో

ఆలూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలో శుక్రవారం మండల ప్రత్యేకఅధికారి విజయలక్ష్మీ, ఎంపీడీవో గంగాధర్ అధ్యక్షతన మండల స్థాయి శాఖ సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్న ఈ సమీక్ష సమావేశంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహణ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం, (ఎల్ఆర్ఎస్), సీజనల్ వ్యాధుల నివారణ తదితర అంశాలపై చర్చ నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో, ఎంపీవో, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్ శాఖల ఏఈవోలు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఏపీఎం, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు(సీసీలు), ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'దాడులకు దిగింది బీఆర్ఎస్ నాయకులే'

కమ్మర్‌పల్లి, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : వేల్పూర్‌లో మానాల మోహన్ రెడ్డి చేపట్టిన కనువిప్పు కార్యక్రమంలో దాడులకు దిగింది ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, ఆయన సోదరుడు అజయ్‌రెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులేనని బాల్కొండ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెం గంగా ప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం కమ్మర్‌పల్లి మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయమై ప్రశాంత్ రెడ్డి ఒక వీడియో విడుదల చేస్తు పచ్చి అబద్దాలు మాట్లాడారని విమర్శించారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట రవి, డిసిసి డెగెట్ తిప్పిరెడ్డి శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీన్, జిల్లా ప్రధానకార్యదర్శి రవి, జిల్లా కార్యదర్శి గోపి మాజీ ఎంపీపీ గుడిసె అంజమ్మ, అజ్మత్ పాష, సుంకెట శ్రీనివాస్ సాయి, తిరుపతి రెడ్డి, సల్లూరి గణేష్ గౌడ్, నాగరాజు, మండల నాయకులు పాల్గొన్నారు.

'విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి'

ఆర్మూర్‌టౌన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఈనెల 23న వామపక్షాల ఆధ్వర్యంలో చేపడుతున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పటై 18 నెలలు పూర్తి చేసుకున్నా విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో విఫలం అయిందన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు ఏరియా అధ్యక్షుడు నికిల్, నాయకులు ప్రిన్స్, పాషా, గోపాల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నిరసన

బోధన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థిసంఘాల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్‌లో విద్యార్థులు మహా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో మహా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగం సమస్యలను పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 8వేల కోట్ల ఫీజురియంబర్స్‌మెంట్‌ను, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిల చెల్లింపులో కేసీఆర్ ప్రభుత్వం అవలంబించిన నిర్లక్ష్య పద్ధతులను కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించవద్దని, విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సౌకర్యాలు కల్పించకుండా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు రాచకొండ విఘ్నేష్, గౌతం కుమార్, మొసిన్, నాగరాజు, నసీర్, సందీప్, సృజన్,. దినేస్, సాయినాథ్, శ్రీకాంత్, శంకర్, రాజన్న, నాగరాజు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు



ఏర్గట్లలో బోనాల వేడుకల్లో పాల్గొన్న మహిళలు

ఏర్గట్ల, జులై 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సిబ్బందితో కలిసి బోనాలు తయారు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌వో సంధ్య మాట్లాడుతూ ప్రతీసంవత్సరంలాగే పాఠశాలలో బోనాలు పండుగను జరుపుకుని దాని ప్రాముఖ్యతను విద్యార్థినులు తెలియజేశామన్నారు. కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

విజేత కళాశాలలో...

ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని విజేత ఒకేషనల్ కళాశాలలో శుక్రవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు బోనాలు తలపై ఎత్తుకొని మహాలక్ష్మీ అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సంజీవ్, డైరెక్టర్ నవీన్‌యాదవ్, అధ్యాపకులు రజనీకాంత్, ప్రదీప్, లావణ్య, స్రవంతి పాల్గొన్నారు.

మాక్లూర్ : మాక్లూర్ మండలం అమ్రాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బోనాల పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు అమ్మవారికి బోనాలతో నైవేద్యం, నూతన వస్త్రాలను సమర్పించారు. అనంతరం విద్యార్థులతో ఫుడ్‌ఫెస్టివల్ ఏర్పాటు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఉపాధ్యాయులు రమేష్, జలజ, నీరజ, వనిత, జ్యోతి, రమేష్, సాయన్న పాల్గొన్నారు.

బోధన్ : బోధన్ పట్టణంలోని విజయసాయి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. విద్యార్థినిలతో పాటు ఉపాధ్యాయులు బోనాలను అలంకరించి అమ్మవారి ఆలయానికి బోనాలతో వెళ్లారు. వర్షాలు సకాలంలో కురువాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



బోనాలు ఎత్తుకున్న విద్యార్థినిలు

ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రోత్సాహం

● ఐకేపీ డీపీఎంలు రాజయ్య, రాజేశ్వర్

కమ్మర్‌పల్లి, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా నెలకొల్పే సూక్ష్మతరహా ఆహారశుద్ధి యూనిట్లకు సబ్సిడీ రుణాలతో తగిన ప్రోత్సాహం అందిస్తున్నదని ఐకేపీ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు రాజయ్య, రాజేశ్వర్, స్త్రీనిధి జనరల్ మేనేజర్ రామదాసు అన్నారు. శుక్రవారం కమ్మర్‌పల్లి మండలకేంద్రంతో పాటు ఉప్లూర్, హసాకొత్తూర్ తదితర గ్రామాలలో కొనసాగుతున్న యూనిట్లు పరిశీలించారు. మహిళా సంఘాల ద్వార నెలకొల్పే సూక్ష్మతరహా ఆహారశుద్ధి యూనిట్లకు 35 శాతం సబ్సిడీలతో 10 లక్షల వరకు రుణసదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తున్నదని, ఈ కార్యక్రమాన్ని ఇందిరామహిళశక్తి పథకం ద్వారా అమలు పరుస్తుందన్నారు. కార్యక్రమంలో మండల ఐకేపి ఏపీఎం కుంట గంగారెడ్డి, జిల్లా ఫామ్ విభాగంఏపీఎం రవి, సీసీలు బలెరావు రవి కుమార్, లేఖ్య, స్త్రీనిధిఅసిస్టెంట్ మేనేజర్ రేణుకతదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీ చైర్మన్ విఠల్‌రావు

డొంకేశ్వర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని మాజీ జడ్పీచైర్మన్ విఠల్‌రావు అన్నారు. డొంకేశ్వర్ మండల నికాల్పూర్ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో బీరెల్లి రామారావు, అంజయ్య, మామిడి పురుషోత్తం రెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రవీణ్‌రావు, గంగారెడ్డి, గంగన్న, ముత్తన్న, చాంద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు అందజేసిన పూర్వ విద్యార్థులు

మెండోర, జూలై 18 (ఆంధ్రజ్యోతి): మండలంలో పోచంపాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 సంవత్సరం పూర్వ విద్యార్థులు 15 కుర్చీలను శుక్రవారం పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు నరేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, విద్యార్థుల బృందం కృతజ్ఞత పూర్వకంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుకు అందించారు. అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● సీనియర్ సివిల్ న్యాయాధికారి, న్యాయసేవా అధికార సంస్థ జిల్లా సెక్రెటరీ ఉదయ భాస్కర్

జక్రాన్‌పల్లి, జూలై 18 (ఆంధ్రజ్యోతి): చట్టాలపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో వీడీసీల వ్యవస్థను రద్దు చేసుకోవాలని సినియర్ సివిల్ న్యాయాధికారి, న్యాయసేవా అధికార సంస్థ జిల్లా సెక్రటరీ ఉదయ భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని జక్రాన్‌పల్లి, కొలిప్యాక్ గ్రామాలలో చట్టాలపై ఇరు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఇరు గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఉదయభాస్కర్‌రావు మాట్లాడుతూ చట్టం ఎవరికి చుట్టం కాదని చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్నారు. వీడీసీల ముసుగులో గ్రామాల్లో బహిష్కరణ చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. సమస్యలు వచ్చినప్పుడు ప్రజలు ధైర్యంగా ఉంటే చట్టం ప్రజలను కాపాడుతుందన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ రాజ వెంరటరెడ్డి, న్యాయసేవా అధికార సంస్థ ప్రతినిధులు సాయిరెడ్డి, రాజేశ్వర్, జక్రాన్‌పల్లి ఎస్సై ఎండి మాలిక్ రెహ్మాన్, ఎంపీడీవో సతీష్ కుమార్, ఎంపీవో యూసఫ్ కాన్, ఏపీఎం రవీందర్‌రెడ్డి, జక్రాన్‌పల్లి పంచాయితీ కార్యదర్శి గంగాదర్, నిజామాబాద్ అడ్వకేట్‌లు జైపాల్, రాంమోహన్ రావు, జక్రాన్‌పల్లి, కొలిప్యాక్ గ్రామస్థులున్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ న్యాయాధికారి

పీజీ కళాశాల విద్యార్థులకు బంగారు పతకాలు

ఆర్మూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని విజేత డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో బంగారు పథకాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ సంజీవ్ రెడ్డి తెలిపారు. ఇటీవల తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన ద్వితీయ స్నాతకోత్సవంలో విజేత పీజీ కళాశాల విద్యార్థులు గడ్డం రాజశేఖర్, సత్తెమ్మ, సృజన తమ సత్తాచాటి బంగారు పతకాలు సాధించారన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం సన్మానించింది. కార్యక్రమంలో కరస్పాండెంట్ సంజీవ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఆనంద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రశాంత్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

ఆర్మూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీవో సంతోష్‌కుమార్ సూచించారు. శుక్రవారం జాగిర్యాల్ గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. అన్ని గ్రామాల్లో ఫ్రైడే‌డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జావిద్ అలీ, పంచాయితీ కార్యదర్శి అర్చన, తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక సంస్థల ఎన్నిల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి'

బోధన్,జూలై18(ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో అన్ని స్థానాలలో బీజేపీ జెండా ఎగరాలని శుక్రవారం రాష్ట్ర నాయకులు అన్నారు. జిల్లా కమిటీ కన్వీనర్‌గా ఎన్నికైన సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డితో పాటు బీజేపీ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు తదితరులున్నారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు

నవీపేట,జూలై18(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బాబురాం నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోతంగల్‌లో జరిగిన బంజారా సేవా సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి మండల కేంద్రంలో బంజారా భవనాలు నిర్మించాలని, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్‌లను విద్య, ఉద్యోగ రంగాలతో పాటు రాజకీయంగా అమలు చేయాలని కోరారు. సంఘం కమిటీ సభ్యులను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రునాయక్, ప్రధాన కార్యదర్శి గంగాధర్ నాయక్, మండల అధ్యక్షులు బదావత్ గణేష్, ఫకీరా, మంగీలాల్, అంబర్ సింగ్, పరశురాం, గోవింద్, ప్రేమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కీటక జనిత వ్యాధులపై అవగాహన

నవీపేట,జూలై18(ఆంధ్రజ్యోతి): జాతీయ కీటక జనిత వ్యాధులపై శుక్రవారం మండలంలోని మోకన్‌పల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధుల నివారణ గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో బినోల మెడికల్ ఆఫీసర్ విద్యాసాగర్, సబ్‌యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావు, సూపర్‌వైజర్ కిషన్, హెచ్‌ఈవో సంతోష్, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి కవిత, స్నేహిత తదితరులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

దారిదోపిడీలో స్నేహితుడే నిందితుడు

● ముగ్గురి అరెస్టు

● భీమ్‌గల్ సీఐ పొన్నం సత్యనారాయణ



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న భీమ్‌గల్ సీఐ

కమ్మర్‌పల్లి, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ గ్రామశివారులో ఈ నెల 16న జరిగిన దారిదోపిడీకి పాల్పడిన ముగ్గురువ్యక్తులను కమ్మర్‌పల్లి ఎస్ఐ అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐడీ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు భీమ్‌గల్ సీఐ పొన్నం సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కేసువివరాలు వెల్లడించారు. కోరుట్ల మండలం జోగిన్‌పల్లి గ్రామానికి చెందిన కొమ్ముల లక్ష్మీనారాయణ తన మిత్రుడు జలంధర్‌తో కలిసి భీమ్‌గల్‌లో హార్వేస్టర్ కొనుగోలు నిమిత్తం 3లక్షల50 వేల నగదతో బైక్‌పై బయలుదేరారు. వీరు కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ గ్రామం మీదుగా భీమ్‌గల్ వైపు వెళుతుండగా ఇద్దరు కత్తులతో బెదిరించి వారి వద్దఉన్న 3 లక్షల నగదుతోపాటు సెల్‌ఫోన్‌లను లాక్కొని పారిపోయిన విషయం తెలిసిందే. ఈ కేసులో బాధితుడి బైక్‌పై వెనక కూర్చున్న స్నేహితుడు జలందర్ పథకం ప్రకారమే దారిదోపిడీ జరిగిందన్నారు. డబ్బులపై ఆశ కలిగిన జలందర్ ఆంధ్రా ప్రాంతానికి చెందిన తన సోదరుడు శేఖర్‌తో పాటు మరోవ్యక్తి ప్రసాద్‌ను రప్పించి తామువెళ్లే దారి వివరాలు చెప్పి కాపుకాయించి దారి దోపిడీకి పాల్పడినట్లు తమ విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. దోచుకున్న డబ్బులను పంచుకునే నిమిత్తం శుక్రవారం మధ్యాహ్నం మెట్‌పల్లిలోని తిరుమల లాడ్జీకి వచ్చారన్న పక్కాసమాచారంతో ఎస్ఐ అనీల్ రెడ్డి ఐడీ పార్టీ పోలీసులతో లాడ్జీపై ఆకస్మికదాడి జరిపి నిందుతును అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న 3లక్షల 45 వేల నడదు సెల్‌ఫోన్‌లు, నెంబర్‌ప్లేట్ లేని రెండు స్కూటీలను, కత్తిని స్వాధీనం చేసుకుని కేసున మోదు చేసి రిమాండ్‌కు తరలింలినట్లు తెలిపారు. కేసు ఛేదించిన కమ్మర్‌పల్లి ఎస్ఐ అనీల్‌రెడ్డి, ఐడీపార్టీ సిబ్బందిని సీఐ అభినందించారు.

భార్యను చంపిన భర్తకు జీవిత ఖైదు

జక్రాన్‌పల్లి, జూలై 18 (ఆంధ్రజ్యోతి): భార్యన చంపిన కేసులో భర్త కేలోతు శ్రీనివాస్ కు జీవిత ఖైదు, ఆరువేల రూపాయల జరిమానాను జిల్లా సెన్షన్ జడ్జీ జీవీఎన్ భారతి తీర్పు వెలువరించినట్లు జక్రాన్‌పల్లి ఎస్సై ఎండీమాలిక్ రెహ్మాన్ తెలిపారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నూర్సింగ్ తండాకు చెందిన కేలోత్ శ్రీనివాస్ అతని భార్య కేలోత్ సరిత తనతో చీటికి మాటికి గొడవ పడుతుందని, తాను గ్రామంలో పదిమందిలో అవమాన పరుస్తుందని ఆమెను ఉరి వేసి చంపివేశాడని 1 మర్చి 2024 పోలీస్ స్టేషన్‌లో కేలోతు శ్రీనివాస్‌పై కేసు నమోదైనట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో భాగంగా శుక్రవారం జిల్లా సెన్షన్ న్యాయాధికారి జీవిఎన్ భారతి నిందుతుడు కేలోత్ శ్రీనివాస్‌కు యావజీవ కారగార శిక్షతో పాటు ఆరువేల రూపాయల జరిమానా విధిస్తు తీర్పు వెలువరించినారని ఎస్సై తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలుశిక్ష

బోధన్,జూలై18(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో మద్యం సేవించి వాహనం నడిపిస్తున్న వ్యక్తిని శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా న్యాయాధికారి ఒకరోజు జైలుశిక్ష విధించారని బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, కొత్త చట్టాలు అమలులో ఉన్నాయన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

సుభాష్‌నగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ నగరంలో విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతిచెందిన ఘటన శుక్రవారం జరిగింది. నగరంలోని మార్వాడిగల్లిలో నూతనంగా నిర్మిస్తున్న భవనంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో టైల్స్ పాలీష్ చేస్తున్న కార్మికుడు మృతి చెందాడు. నగరంలోని ఆటోనగర్‌కు చెందిన ఉమర్ (32) అనే కార్మికుడు మృతి చెందినట్లు 1వ టౌన్ పోలీసులు తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న భవనంలో విద్యుత్ షాక్ వల్ల కార్మికుడు చనిపోవడంతో భవన యజమాని, కాంట్రాక్టర్ విషయాన్ని బయటకు రాకుండా ప్రయత్నం చేసినట్లు తెలుస్తుంది. ఈ విషయమై సమాచారం అందుకున్న పోలీసులు యువకుడి మృతదేహాన్ని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని కాపాడిన మహిళలు



వృద్ధుడిని కాపాడుతున్న మహిళలు

బాసర,జూలై18(ఆంధ్రజ్యోతి) : ఆత్మహత్యకుయత్నించిన వ్యకిని సాహసించి ఇద్దరు మహిళలు ప్రాణాలతో రక్షించిన ఘటన శుక్రవారం బాసర గోదావరి నది తీరంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాలలోకి వెళ్తే నిజామాబాద్ పట్టణం పులాంగ్, పట్టికల్లి ప్రాంతానికి చెందిన మామిడి సాయిబాబా ఆర్టీసీ డిపార్ట్‌మెంట్‌లో పని చేసి రిటైర్ అయ్యారు. ఇంట్లో వ్యక్తిగత కారణాల వల్ల మనస్థాపం చెందిన ఆయన శుక్రవారం బాసర వచ్చి నది తీరాన గల స్నానఘట్టం వద్ద గోదావరి నదిలోకి వెళ్లి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు. అక్కడే భక్తులు వేసే నాణేల కోసం కోసం వెతుకుతున్న ఇద్దరు మత్స్యకారుల కుటుంబాలకు చెందిన మహిళలు గమనించి మొదట కేకలు వేశారు. నీట మునిగిపోతున్న సాయిబాబాను కాపాడేందుకు మొదట తోకల గంగామణి అనే మహిళ సాయిబాబా జుట్టును పట్టుకొని నీటిలో మునిగిపోకుండా ప్రయత్నించింది. దీన్ని గమనించిన మహిళ కంబోలి గంగామణి నీటిలో ఈదుకుంటూ వెళ్లి ఆ తెప్పని లాక్కుంటు ఒడ్డు వరకు తెచ్చారు. స్థానిక పోలీసులు అభినందించారు. సాయిబాబాను కుటుంబసభ్యులను పిలిపించి అప్పగించారు.

అధికారులను చంపేస్తామని బెదిరించిన వారిపై కేసు

వర్ని, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిద్దాపూర్ అటవీ ప్రాంతంలో శుక్రవారం వర్ని అటవీ రేంజ్ అధికారులను బెదిరించి చంపేస్తామని బెదిరించినందుకు నిందితులపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. అటవీ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు అటవీ ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశించించి అటవీ ప్రాంతాన్ని చదును చేసి మక్క పంట వేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సమాచారం తెలిసి అక్కడికి వెళ్ళిన అటవీ సిబ్బంది పై బర్దావల్ బర్క్య, అతని కుటుంబ సభ్యులు అధికారులను,వారి వాహనాలను వెళ్లనీయకుండా ,విధులను నిర్వర్తించకుండా అడ్డుకుని అవమానపర్చారని తిడుతూ మరోసారి ఇక్కడకు వస్తే చంపేస్తామని బెదిరించినట్లు చెప్పారు. అటవీ బీట్ అధికారిణి సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

కమలాపూర్‌లో ఉపకాలువ పరిశీలన



రైతులతో మాట్లాడుతున్న అధికారులు

నవీపేట,జూలై18(ఆంధ్రజ్యోతి): మండలంలోని కమలాపూర్‌లోని డి50/4/10 ఉప కాలువను శుక్రవారం ఇరిగేషన్ ఈఈ బలరాం, ఎస్ఐ వినయ్‌లు పరిశీలించారు. సంబంధిత ఉప కాలువ గట్టుపైన ఉన్న రోడ్డును ఇటీవల అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి జేసీబీ సహాయంతో ధ్వంసం చేశాడు. ఈ విషయంపై ఇటీవల పలువురు రైతులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఫిర్యాదు చేయగా వెంటనే విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి ఉప కాలువను ఇరిగేషన్ ఈఈ బలరాం, ఎస్ఐ వినయ్‌లు పరిశీలించి స్థానిక రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఆయిల్‌పామ్ పంటపై రైతులకు అవగాహన

ఆర్మూర్ టౌన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పీఏసీఎస్ సొసైటీ కార్యాలయంలో రైతులకు అగ్రికల్చర్ ఏవో హరికృష్ణ ఆయిల్ పామ్ పంటలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో హరికృష్ణ మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఆదాయం కోసం ఆయిల్ పామ్ పంటలు సాగుచేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో అనూష, సొసైటీ కార్యదర్శి రాజేశ్వర్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

'సూపర్‌బ్రెన్ యోగాతో జ్ఞాపకశక్తి పెరుగుతుంది'

కమ్మర్‌పల్లి, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : సూపర్‌బ్రెన్ యోగా (గుంజీల్లు తీయడం) పద్ధతిని అవలంబిస్తే జ్ఞాపకశక్తి పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో అల్జీర్స్ వ్యాధి రాకుండా రక్షణ కల్పిస్తుందని రాష్ట్రసాయి అవార్డు గ్రహిత, జాతీయ ప్రచారకులు అందె జీవన్‌రావు అన్నారు. శుక్రవారం కమ్మర్‌పల్లి ఉన్నత పాఠశాలలో సూపర్‌బ్రెయిన్ యోగా అనే అంశంపై కార్యశాల నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐకేపి ఉదోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంట గంగారెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు నాగభూషణం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

ఆర్మూర్ టౌన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 3, 17వ వార్డులలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూపీహెచ్‌సీ, మున్సిపల్ సిబ్బంది కలిసి ఇంటింటికి తిరుగుతూ నీటి నిల్వలను తొలగించారు. పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధియే లక్ష్యం

భీమ్‌గల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని మండల అధ్యక్షుడు స్వామి అన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు జెజె నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, జిల్లా కార్యదర్శి బోజ గౌడ్, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలి

వేల్పూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి వారి ని పర్మినెంట్ చేయాలని అప్పటి వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ ఆదర్శ గ్రామ పంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు అన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలో జీపీ వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు లక్ష్మణ్, భూమన్న, వెంకవ్వ, నర్సయ్య, గంగాధర్ తదితరులున్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ

వేల్పూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): అమీనాపూర్‌లో శుక్రవారం ఈజీఎస్ సిబ్బంది ద్వారా ఇంటింటికి ఆరు మొక్కలను పంపి ణీ చేశారు. మొక్కలను సంరక్షించాలని ఏపీవో అశోక్, అధికారి సాగర్ సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి విపుల్‌కుమార్, కారోబార్ అశోక్ పాల్గొన్నారు.

రెంజల్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా మమత



బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ మమత

రెంజల్,జూలై18(ఆంధ్రజ్యోతి): రెంజల్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా మమత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రెంజల్ తహసీల్దార్‌గా పనిచేసిన శ్రావణ్‌కుమార్ అనారోగ్య కారణాల వల్ల లీవ్‌పై వెళ్లగా ఆయన స్థానంలో వర్ని డిప్యూటీ తహసీల్దార్‌గా విదులు నిర్వహిస్తున్న మమత రెంజల్ ఇన్‌చార్జి తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించారు.

'విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి'

కోటగిరి,జూలై18(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని కోటగిరి ట్రాన్స్‌కో ఏఈ బుజ్జిబాబు సూచించారు. కోటగిరి మండలంలోని సుద్దులం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. రైతులు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రైతులు, ట్రాన్స్‌కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

రుద్రూరు, జూలై 18 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మధ్యాహ్నభోజన కార్మికురాలు అయినటువంటి చుంచు స్వరూప, శ్రీనివాస్‌ల కుమార్తె చుంచు సాహితి బాసర ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన సందర్భంగా శుక్రవారం మండల విద్యాధికారి కట్ట శ్రీనివాస్, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ రామ్‌సింగ్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థి సాహితిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్, లక్ష్మి నర్సయ్య, షేక్ అక్బర్, గోని శంకర్, ఎన్.సంజీవ్, విజయ చక్రవర్తి, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : ఆర్మూర్‌కు చెందిన బీజేపీ అధికార ప్రతినిధి కూతురు జెస్సు అశ్రిత ఇటీవల వెల్లడైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాదించి వారణాసిలోని బనారస్ హిందూ యూనివర్సిటీలో ఐఐటీకి ఎంపికయ్యారు. ఐఐటీకి ఎంపికైన అశ్రితను శుక్రవారం అంకాపూర్‌లో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అభినందించి సన్మానిచారు. కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి జెస్సు అనిల్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఐఐటీలో సీటు సాధించిన అశ్రితను సమాజ సేవకుడు తులసి పట్వారి మామిడిపల్లిలో సన్మానించారు.

ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డిని కలిసిన సభ్యులు

ఆలూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండలం కల్లెడి గ్రామానికి చెందిన శ్రీకృష్ణ యాదవ సంఘం (గొల్ల) సభ్యులు శుక్రవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించి తమ సంఘ అభివృద్ధికి అవసరమై నిధులు మంజూరుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గంగోల్ల ప్రళయ్‌తేజ్, సంఘ నాయకులు రమేష్, భీముడు, నూకల రవి, గొల్ల శ్రీను, మోహన్, గంగాధర్ పాల్గొన్నారు.

విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలి

బోధన్,జూలై18(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలని ఎన్‌సీసీ విద్యార్థులకు క్రమశిక్షణ, సమయపాలన అత్యంత ప్రధానమైనదని ఎన్‌సీసీ బెటాలియన్ కమాండెంట్ కల్నన్ విష్ణునాయర్ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ఇందూర్ మోడల్ హైస్కూల్‌లో ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కొడాలి కిషోర్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు రామారావు, సుబేదర్ అమజ్ రాణా, డీహెచ్‌ఎం సచ్చిందర్ జిత్రా, శ్రీకాంత్, ఏఎస్‌ఓ సాయిలు, పీఈటీ సంతోష్ పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘం కార్యవర్గం ఎన్నిక

బోధన్,జూలై18(ఆంధ్రజ్యోతి): బోధన్‌లో గంగపుత్ర సంఘంనూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వెండిపోశెట్టి, ఉపాధ్యక్షులుగా బొంతల సాయిలు, ప్రధాన కార్యదర్శి లింగం, సహాయ కార్యదర్శి వెండి దత్తు, కోశాధికారిగా వెండి నాగేష్, సభ్యులుగా తోకల పర్వయ్య, గంగారాం, సాయిలు, గంగాధర్, శంకర్, సాయిలు ఎన్నికయ్యారు.



పెద్ద శక్కర్గ గ్రామ శివారులో సాగు చేసిన పెసర పంట

తగ్గుతున్న పెసర సాగు

- వర్షాభావం, దిగుబడి తగ్గడం కారణాలు
- ఈ సీజన్‌లో 1250 ఎకరాల్లోనే సాగు

మద్నూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మద్నూర్ మండలంలో పెసర పంట సాగు తగ్గుపోతోంది. ఈ వానాకాలంలో కేవలం 1250 ఎకరాలలో మాత్రమే రైతులు పెసర పంటసాగు చేశారు. ఈసారి ముందస్తుగా రోహిణి కార్తెలు వర్షాలు కురవడంతో ఉమ్మడి మద్నూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో పెసర పంట సాగు చేశారు. తక్కువ ఖర్చుతో కూడుకున్న వాణిజ్య పంటల్లో ఒకటైన పెసరను వర్షాధారంపైనే సాగు చేస్తారు. 65 నుంచి 75 రోజుల మధ్య చేతికి వచ్చే ఈ పంటను రోహిణి, మృగశిర, ఆరుద్ర, కార్తెలలో విత్తుతారు. పంటల్లో కలుపు తీత, దిగుబడి తగ్గడం పంటను ఏరేందుకు కూలీల కొరత వల్ల పంట సాగు ఏటా తగ్గుతుంది. ఉమ్మడి మద్నూర్ మండలంలో 2019-2020-2021లో ఐదు వేల ఎకరాల నుంచి 8 వేల ఎకరాల వరకు సాగు చేసేవారు. 2022లో 1560 ఎకరాలు, 2023లో 1015 ఎకరాలు, 2024లో 1220 ఎకరాల్లో, 2025లో 1250 ఎకరాల్లో రైతులు పెసర పంట సాగు చేశారు. ఉమ్మడి మద్నూర్ మండలం లో ఎటువంటి నీటి వనరులు లేకపోగా కేవలం వర్షాధారంపైనే ఆధారప డి పెసర పంట పండించాల్సి ఉంటుంది. పెసర్లకు గత సీజన్‌లో క్వింటాకు గరిష్ఠంగా రూ. 8,500 నుంచి కనిష్టంగా రూ. 6,500 ధర పలికింది. ఎకరాకు మూడు నుం చి నాలుగు క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోంది. కొందరు కందిలో అంతర్ పంటగా దీనిని సాగుచేసేవారు. పలు కారణాలతో ఉమ్మడి మద్నూర్ మం డలంలో పెసర పంటసాగు తగ్గిపోతోంది.

వర్షాల కోసం రైతుల ఎదురుచూపు

- కురియని వర్షాలు.. పూర్తికాని వరినాట్లు
- ఎత్తిపోతున్న బోరుబావులు
- ఆందోళనలో రైతులు



ఆర్మూర్‌లో నారుమడి



వరినాట్లు వేస్తున్న రైతులు (ఫైల్)

ఆర్మూర్, జూలై18(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం ప్రారంభమై 40రోజులు గడుస్తున్నా వర్షాల జాడలేదు. ఇప్పటివరకు పెద్దవర్షాలు కురిసిన సందర్భాలు లేవు. దీంతో వ్యవసాయ పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఆర్మూర్ ప్రాంతంలోని అనేక మండలాల్లో బోరుబావుల ఆధారంగానే వ్యవసాయం సాగు చేస్తుంటారు. వర్షాలు కురువకపోవడం తో చెరువులు, కుంటల్లోకి నీరు రాక భూగర్భజలాలు పెరగడం లేదు. ఉన్న బోరుబావుల్లో కాస్త ఉన్న నీరు తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనవరి నెల నుంచే బోరుబావుల్లో నీరు తగ్గుతూ వ స్తుంది. వర్షాలు కురవక బోరుబావులు నీరు అందివ్వక వ్యవసాయం ముందుకు సాగేదెలా అనే అనుమానం రైతులను వేధిస్తోంది. నీరు ఉన్న కొద్దిమంది రైతులు బోరుబావుల కింద వరినాట్లు వేశారు. అధిక పూర్తిస్థాయిలో వేయలేదు. చెరువుల్లో నీరు లేకపోవడంతో చెరువుల కింద నాట్లు వేసే పరిస్థితి ప్రస్తుతానికి లేదు. వర్షాలు కురువక పోవడంతో వరినారు ముదిరి పోతుందని రైతులు వాపోతున్నారు.

యాభై శాతం దాటని వరినాట్లు

వర్షాలు కురియక బోరుబావుల్లో తగినంత నీరు లేకపోవడంతో ఆర్మూర్ ప్రాంతంలో వరినాట్లు వేయడం సగమే పూర్తయింది. నాటిన వరి కూడా వర్షాలు లేక పంట ఎండిపోతుందేమోనని ఆందోళనకు గురవుతున్నారు. సుమారు సుమారు 90వేల ఎకరాలలో ప్రతీయేట వరి సాగుచేసేవారు. ఈ పాటికి అధిక శాతం నాట్లు వేయడం పూర్తయ్యేవి. ఈ సారి మందకొడిగా సాగుతోంది. ఇప్పటివరకు 45వేల 750ఎకరాలలో మాత్రమే వరిపంట నాట్లు వేసినట్లు అధికారులు అంచన వేస్తున్నారు. గత సంవత్సరం ఇప్పటికీ 70 వేల ఎకరాల పైగా నాట్లు వేశా రు. సకాలంలో వర్షాలు కురువని పక్షంలో వరినారు ముదిరిపోయే అవకాశం ఉంది. ఈ సంవత్సరం సోయాపంట విస్తీర్ణం కూడా ఘననీయంగా తగ్గింది. ఆర్మూర్ డివిజన్‌లోని వివిధ గ్రామాలలో 2190 ఎకరాల విస్తీర్ణంలో మాత్రమే సోయా సాగుచేశారు. గతంలో 10వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో రైతులు సోయపంటను సాగు చేసేవారు. సోయపంటకు తెగు ల్లు సోకడం ఆశించిన స్థాయిలో ధర రాకపోవడం తో సోయా సాగును రైతులు తగ్గించారు. సోయా పంటకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగుచేస్తున్నారు. మొక్కజొన్న దిగుబడులు అధికంగా రావడమే కాకుండా ధర ఎక్కువ పలకడంతో రైతులకు లాభసాటిగా మారింది. దీంతో రైతులు మొక్కజొన్నతో పాటు పచ్చిబుట్టను సాగుచేస్తున్నారు. పసుపు సాగు విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు అంతగాలేవు. గత సంవత్సరం పసుపునకు అంతగా గిట్టుబాటు ధర రాకున్నప్పటికి ఈ సారి ధర పలుకుతుందన్న ఆశాభావంతో రైతులు పసుపు సాగు విస్తీర్ణం తగించలేదు. ఈసీజన్‌లో మొక్కజొన్న సాగువిస్తీర్ణం కొంతవరకు పెరిగింది. సాధారణ వర్షాలు కురిసిన పంట గట్టెకుతుందని రైతులు ఆశభావంతో ఉన్నారు.

ఎత్తిపోతున్న బోరు బావులు

సమృద్ధిగా వర్షాలు కురియకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. ఈ సంవత్సరం జనవరి వరకు బాగానే నీరు పోసిన బోర్లు తగ్గుతు వచ్చి పూర్తిగా ఎత్తిపోయిన సందర్భాలున్నాయి. ఈ సమయంలో రైతులు పంటను కాపాడుకునేందుకు మరోబోరు వేయాల్సి వస్తోంది. దీంతో రైతుకు అదనంగా ఆర్థిక భారం తడిసి మోపెడవుతోంది. ప్రస్తుతం బోరుబావుల్లో నీరు తగ్గి అరకొర నీరందిస్తున్నాయి. వర్షాలు కురియకపోవడం వల్ల వరినాట్లు వేసిన రైతులు బోరుబావులపై ఆదారపడి పంటలకు నీరందించడంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లపై అధిక భారం పడి ట్రాన్స్‌ఫార్మర్లు సైతం కాలిపోయిన సందర్భాలున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం పడి లోవోల్టేజీతో రైతుల విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయి. రైతుల మోటార్లు కాలిపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఒకసారి విద్యుత్ మోటర్ కాలిపోయిన సందర్భాల్లో విద్యుత్ పంపుసెట్టు బోరుబావిలో నుంచి తీయడానికి, రిపేర్ ఖర్చులు, తిరిగి దించడానికి సుమారు ఏడువేల రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది. ఇది రైతులకు అదనపు భారంగా మారింది. సకాలంలో వర్షాలు కురిస్తే రైతులకు నష్టాలు తప్పేవి. ఇప్పటి వరకు కురిసిన వర్షాలలో లోటు వర్షపాతమే నమోదైంది. ఆర్మూర్‌లో ఇప్పటి వరకు 298 మిల్లీ మీటర్ల వర్షం కురియాల్సి ఉండగా 185 మిల్లీ మీటర్ల వర్షాపాతం మాత్రమే నమోదైంది. ఇదే పరిస్థితి జిల్లాలోని అన్ని మండలాలలో నెలకొంది.

వరినాట్లు ముందుకు సాగడం లేదు..

రోహిత్ రెడ్డి, రైతు , పిప్రి



వర్షాలు కురువకపోవడంతో వరినాట్లు వేయడంలో జాప్యం జరుగుతోంది. బోరుబావు లు ఉన్నప్పటికి సగం విస్తీర్ణంలోనే వరినా ట్లు వేశాం. వర్షాలు కురిస్తే పూర్తిస్థాయిలో నాట్లు వేసేవాళ్లం. బోర్ల న్ని నడుపుతుండడంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడి కాలిపోతున్నాయి. విద్యుత్ మోటార్లు కూడా కాలిపోతుండడంతో రైతుల కు నష్టాలు వస్తున్నాయి. వర్షాలు కురిస్తే నాట్లు జోరందుకునే అవకాశం ఉంది.

బయటే నిషేధం
లోపల జోరుగా మద్యం విక్రయాలు!



దాబా ఎదుట మద్యం నిషేధమంటూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

జుక్కల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): దాబాలో మద్యం తాగొద్దని కామారెడ్డి ఎస్పీ రాజేష్‌చంద్ర ఆదేశాలు జారీ చేయ డంతో జుక్కల్ పోలీసులు దా బాహోటల్ ముందు మద్యం నిషేధమని ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. కానీ హోటల్ లోపల మద్యం విక్రయాలు, సిట్టింగులు జోరుగా సాగుతున్నాయి. జుక్కల్‌లో ఉన్న దాబాహోటల్ యజమానులతో పోలీసులు సమావేశం ఏర్పాటుచేసి ఇక దాబా హోటల్లో కేవలం భోజనం మాత్రమే వడ్డించాలని, మద్యం తాగనివ్వొద్దని జారీ చేసినా ఇవన్నీ బేఖాతరు చేసి నిర్వాహకులు దాబాలో మద్యం విక్రయిస్తున్నారు. మాంసం భోజనం చేసే వారికి మద్యం విక్రయించకుంటే వ్యాపారం సాగదని నిర్వాహకులు చెప్తున్నారు. దాబాలపై దాడులుచేసిమద్యంవిక్రయాలు జరపవద్దని గ్రామస్థులు కోరుతున్నారు.

మొరాయించిన మాధవనగర్ రైల్వే గేటు



ఇబ్బందులు పడుతూ గేటు దాటుతున్న వాహనదారులు

డిచ్‌పల్లి, జూలై 18 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్-హైదరాబాద్, మాధవనగర్ రైల్వే గేటు మొరాయించింది. గేటు వేసి తెరిచే సమయంలో సగం తెరిచిన తర్వాత మూతపడింది. రైలు మాత్రం రైల్వేగేటు పడకపోవడంతో సగానికి ఉన్న సమయంలోనే రైలు వచ్చి వెళ్లిపోయింది. వెంటనే రైల్వేసిబ్బంది గేటు మరమ్మతులు చేపట్టారు. దీంతో వాహనాలను దారిమళ్లింపు చేయడం ఇబ్బంది గా మారింది. వంతెన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్న ఎంపీ అర్వింద్ పనుల వేగవంతం కోసం ప్రత్యేకచొరవ చూపడంలేదని స్థానికులు వాపోతున్నారు. వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి గేటు ఇబ్బందులు దూరం చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు. వంతెనకు ఇరువైపులా భారీగుంతలు ఏర్పాడిన కనీసం ఆర్అండ్‌బీ సిబ్బంది గుంతలు పూడ్చాలని చోదకులు కోరుతున్నారు.

వ్యాపార సముదాయాల ముందున్న వస్తువుల తొలగింపు



సామాన్లను తొలగిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది

- శంభునిగుడి వద్ద ఉద్రిక్తత

సుభాష్‌నగర్, జూలై18 (ఆంధ్రజ్యోతి): నగరంలోని శంభునిగుడి వద్ద ఉన్న దుకాణా సముదాయాల ముందున్న వస్తువులను ట్రాఫిక్ అధికారులు తొలగించారు. శుక్రవారం సాయంత్రం ట్రాఫిక్, క్యూఆర్‌టీ పోలీసుల సహాయంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్న దుకాణ సముదాయాల ముందున్న వస్తువులను తొలగించారు. దీంతో శభునిగుడి వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. షాపుయజమానులు పోలీసుల మధ్య కొద్దిసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. నగరంలో చాలాచోట్ల ట్రాఫిక్‌కు ఇబ్బంది ఉన్న షాపుల ముందుభాగాన్ని తొలగిస్తున్నామని అందులో భాగంగానే శంభునిగుడి వద్ద కూడా తొలగిస్తున్నామని ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ తెలిపారు. రోడ్లపై వ్యాపారాలు నిర్వహించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోడ్లు పాడవుతున్నా పట్టించుకోరా?

- రాత్రి మొరం.. పగలు కేజీవీల్ ట్రాక్టర్లతో రోడ్లు ధ్వంసం
- రహదారిపై బురద, దుమ్ముతో స్థానికులకు ఇబ్బందులు



అధ్వానంగా మారిన కళ్యాణి రోడ్డు



మొర్రం తీసుకెళ్తున్న దృశ్యం



రోడ్డుపై కేజ్‌వీల్ నడుపుతున్న దృశ్యం

ఎల్లారెడ్డి రూరల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని కళ్యాణి గ్రామప్రధాన రహదారిని రాత్రింబవళ్లు ట్రాక్టర్లు విచ్చలవిడిగా తిరుగుతూ నాశనం చేస్తున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. రాత్రివేళల్లో విచ్చలవిడిగా మొరం దందా కొనసాగుతుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రిళ్లు మొరం ట్రాక్టర్లు పగలు కేజీవీల్ ట్రాక్టర్లు రోడ్లపై తిరుగుతూ ప్రధానరోడ్డును ఇష్టారీతిన ధ్వంసం చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న ఇంటి నిర్మాణానికి 10 ట్రాక్టర్ల అనుమతి తీసుకుని 100 ట్రాక్టర్లు కొల్లగొడుతూ అక్రమంగా తరలిస్తూ దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. కళ్యాణి గ్రామశివారులో పంటలకు వరప్రదాయినిగా ఉన్న పటేల్ చెరువుకట్ట ఒడ్డున గంగమ్మ గుడి సమీపంలో పెద్ద కుచ్చ(గుట్ట)ను విచ్చలవిడిగా జేసీబీలతో తవ్వుతూ రాత్రివేళల్లో ఎల్లారెడ్డి పట్టణానికి అక్రమంగా మొరం తరలిస్తున్నట్లు పలువురు పోలీసు, రెవిన్యూశాఖ వారికి ఫిర్యాదు చేసినా అక్రమార్కులకు అడ్డుకట్ట పడటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షాలకు పటేల్ చెరువుకట్ట పొలాలు, గుట్టవైపు వెళ్లే దారి గుంతలమయంగా, బురదమయంగా మారుతోంది. ఆ మార్గం నుంచి వచ్చే మొరం ట్రాక్టర్లు మొరం వెదజల్లుతూ వాటి చక్రాల అంటిన బురదను ప్రధానరోడ్డుపైకి తేవడంతో బీటీరోడ్డు సైతం మట్టి రోడ్డు వలె మారుతోంది. అదే విధంగా పగటివేళల్లో కేజీవీల్ ట్రాక్టర్లు రోడ్లపై తిరుగుతూ రోడ్లను ధ్వంసం చేస్తున్నాయన్నారు. వాటిచక్రాలకు అంటినబురద సైతం ప్రధాన రోడ్డును బురదమయంగా మారుస్తున్నాయని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుపై వెల్లుట్ల, తిమ్మారెడ్డి, తాండా, రత్నాపూర్, కళ్యాణి గ్రామాల ప్రజలు నిత్యం ఎల్లారెడ్డి పట్టణకేంద్రానికి ఇదే మార్గంలో ప్రయాణం సాగిస్తుంటారు. వాతావరణం పొడి(ఎండ)గా ఉన్న సమయంలో ఈరోడ్డుపై పెద్దవాహనం ఏదైనా వెళ్లే క్రమంలో పెద్దమొత్తంగా దుమ్ము, ధూళీ చెలరేగుతుందని గ్రామస్థులు చెప్తున్నారు. రోడ్డు బురదమయంగా మారి సైకిళ్లు, ద్విచక్ర వాహనాలు నడిపేవారు జారి పడుతున్నారని, దీంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తున్నారు. మొరం ట్రాక్టర్లు, కేజీవీల్ ట్రాక్టర్లను అదుపు చేస్తే రోడ్డుపై ఇబ్బంది కలగకుండా ఉంటుందని స్థానికులు కోరుతున్నారు.

విచ్చలవిడిగా తిరుగుతున్న మొరం ట్రాక్టర్లు

కళ్యాణి ప్రధాన రహదారిపై రాత్రి, పగలు అని తేడా లేకుండా విచ్చలవిడిగా మొరం ట్రాక్టర్లు నడుస్తున్నాయని గ్రామస్థులు చెప్తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇన్‌చార్జీల పాలన ఇంకెన్నాళ్లు?

- సమస్యలు పట్టించుకునేవారు కరువు
- అడిగేవారు లేక ఉమ్మడి మండలాల్లో ఇష్టారాజ్యంగా పాలన
- ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపైనే పర్యవేక్షణ

నిజాంసాగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ఉమ్మిడి మండలాల్లో ఇన్‌చార్జిల పాలనే సాగుతోంది. నిజాంసాగర్ ఉమ్మిడి మండలాలైన మహమ్మద్‌నగర్, నిజాంసాగర్‌లో ఎంపీడీవో, ఎంఈవో, ఎంపీవో అధికారులు ఇన్‌చార్జిలుగా కొనసాగుతున్నారు. ఇన్‌చార్జి అధికారుల పాలనతో ప్రజలు విసుగెత్తిపోతున్నారు. అధికారులు ఈ ఉమ్మడి మండలాల్లో ఇన్‌చార్జి అధికారులని నియమించి చేతులు దులుపుకున్నారు. నిజాంసాగర్ ఎంపీడీవోగా ఇదే కార్యాలయంలో పనిచేస్తున్న సూపరింటెండెంట్ గంగాధర్‌ను ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఫిబ్రవరి 2024న నియమించింది. ఇదే కార్యాలయంలో పంచాయతీ విస్తరణ అధికారిగా పనిచేసిన అధికారిని మమ్మద్‌నగర్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు ఇచ్చి ఎంపీడీవోగా కొనసాగిస్తూ ఉన్నారు. నిజాంసాగర్, మహమ్మద్‌నగర్ మండలాల్లో పంచాయతీ అధికారిగా మహమ్మద్‌నగర్ ఇన్‌చార్జి ఎంపీడీవోని విధులు నిర్వహిస్తూ ఉంటారు. నిజాంసాగర్ మండలంలో అన్ని తానై ఇన్‌చార్జి ఎంపీడీవో ఇందిరమ్మ ఇళ్ల ఉపాధిహామీ పనులు పారిశుద్యం పనులను పరిశీలిస్తుంటారు. నెలకు ఒక మారు గ్రామపంచాయతీలను పర్యవేక్షించి రికార్డులను పరిశీలించి గ్రామపంచాయతీకి ఇంత ఇవ్వాలంటూ డిమాండ్ చేసి డబ్బులు దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్టీలకు అతీతంగా పనులు చేయాల్సిన ఇన్‌చార్జి ఎంపీడీవో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఏడాది కాలంగా గ్రామాలను పర్యవేక్షించేందుకు ప్రభుత్వం అద్దె వాహనాన్ని పెట్టుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేసి ఏడాది కాలంలో సొంత కారుని వినియోగించుకుంటూ దాదాపు రూ.3లక్షల వరకు ఉపాధిహామీ నుంచి పొందినట్లు విమర్శలు ఉన్నాయి. నిజాంసాగర్ మండలం పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించి ఇన్‌చార్జి ఎంపీడీవోగా మహమ్మద్ నగర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఉన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవోనే నిజాంసాగర్ మహమ్మద్ నగర్ మండలాల పంచాయతీ అధికారిగా కొనసాగిస్తున్నారు. నిజాంసాగర్ మండలానికి జిల్లాస్థాయి నుంచి అధికారులు వస్తే తప్ప నిజాంసాగర్‌లో కనిపించడం లేదు. ఇన్‌చార్జి అధికారిగా కొనసాగుతున్న మహమ్మద్ నగర్ ఎంపీడీవో మహమ్మద్ నగర్ మండలం పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయాలను పర్యవేక్షించిన దాఖలాలు కొనమెరుపు. గ్రామాల్లో పారిశుద్యం లోపించినా పట్టింపు లేనట్లుగా ఆరోపణలు ఉన్నాయి. నిజాంసాగర్ ఉమ్మడిమండలం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ చైర్‌పర్సన్‌గా కొనసాగిన ఈ ఉమ్మడి మండలాల్లో ఇన్‌చార్జి అధికారుల పాలన కొనసాగుతున్న జిల్లా అధికార యంత్రాంగం పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారని సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతోంది. ఉమ్మడి మండలాల్లో విద్యాశాఖ అధికారులు కూడా ఇంచార్జి అధికారులే. మొహమ్మద్‌నగర్ ఎంఈఓ గాలిపూర్ ప్రధానోపాధ్యాయులు, నిజాంసాగర్ ఎంఈఓగా మల్లూరు ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వహిస్తుంటారు. విద్యాశాఖ అధికారులు గ్రామాలలో ఉన్న పాఠశాల సమస్యలను పరిష్కరించిన దాఖలాలు కానరావు. ఈ అధికారులు ఎంఈఓ కార్యాలయాలలో ఉండే కుర్చీలకే పరిమితమవుతారే తప్ప వీరు చేసిందంటూ లేకపోవడం కొనమెరుపు. నిజాంసాగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా విద్యాశాఖ అధికారులు మండలంలో ఉన్న ఏడు జిల్లా పరిషత్ పాఠశాలల్లో నుంచి విద్యార్థులను ఈ కాలేజీలో అడ్మిషన్లు పొందేందుకు అవగాహన కల్పించలేకపోవడం అసహనం వ్యక్తమవుతోంది. జిల్లాలో మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో రెగ్యులర్ ఎంపీడీవోలుగా నియమించినప్పటికీ ఉమ్మడి మండలాల్లో ఎంపీడీవోలను ఇంచార్జిలుగా గాని కొనసాగిస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఇన్‌చార్జి అధికారుల పాలనకు స్వస్తి పలికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

ఇలా పట్టారు.. అలా వదిలారు!

- నిజాంసాగర్‌లో చేపల వేటను నిషేధించిన అధికార యంత్రాంగం
- చేపల వేట చేసే జాలర్లకు మధ్య దళారుల అండ
- దొంగచాటుగా జాలర్ల నుంచి చేపల కొనుగోలు
- రాత్రుల్లో హైదరాబాద్ మార్కెట్‌కు చేపల తరలింపు



చేపలను తరలించే వ్యాన్ ఇదే..

నిజాంసాగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రభుత్వం జూలై, ఆగస్టు మాసంలో చేపల వేట నిషేధించింది. చేపలు పట్టకుండా మత్స్యశాఖ తగు చర్యలు చేపడుతూనే ఉన్నప్పటికీ దొంగ చాటుగా జాలరులు చేపలను వేటాడి మధ్య దళారులకు విక్రయిస్తున్నారు. మధ్య దళారులు జాలర్లకు అధిక మొత్తంలో చెల్లిస్తామంటూ చేపలను తమకు విక్రయించాలంటూ మొత్తం ఒప్పందం కుదిరించుకున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో సంగారెడ్డి జిల్లానిజాంపేట మండలం రాంరెడ్డిపేట గ్రామంలో మత్స్యకారులు వేటాడుతున్న చేపలను బాన్సువాడకు చెందిన ఓ మధ్యదళారీ చేపలను కొనుగోలుచేసి దర్జాగా రాత్రి వేళలో హైదరాబాద్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. తాజాగా గురువారం నిజాంసాగర్ ప్రాజెక్టు పరిసరాల ప్రాంతంలోని నిజాంపేట మండలం రామిరెడ్డిపేట గ్రామంలో జాలరుల వద్ద కొనుగోలు చేసిన దాదాపు ఒక క్వింటాల్ 56 కిలోల చేపలను తరలిస్తున్న టీఆర్ నెంబర్‌గల అశోక్‌ని ల్యాండ్ వ్యాను అధికారులు సోదా చేయగా ఆ వ్యాన్లు ఐస్ బాక్సుల్లో కొనుగోలు చేసినచేపలు ఉన్నట్లు గుర్తించారు. కానీ చేపలను కొనుగోలు చేసిన మధ్య దళారీ వ్యానుపై ఎలాంటి కేసులు నమోదు చేయకుండా వదిలివేయడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బాన్సువాడకు చెందిన ఓ చేపల వ్యాపారి నిజాంసాగర్ మండలం బొగ్గుగుడిసె వద్ద చేపల కొలుగోలు కేంద్రాన్ని దాదాపు 6 నెలల నుంచి కొనసాగిస్తున్నారు. జాలర్లు వేటాడిన చేపలను కిలో రూ.50 చొప్పున కొనుగోలు చేసి అధిక ధరలకు హైదరాబాద్ మార్కెట్‌కు తరలించి వేల రూపాయలను ఆర్జిస్తూ ఉన్నారు.

మూడు పువ్వులు ఆరు కాయలుగా..

బాచేపల్లి వద్ద తనిఖీ చేసిన వ్యాను నేరుగా బొగ్గు గుడిసే వద్దకు సదరు మధ్య దళారీ బొగ్గు గుడిసెకు తీసుకువచ్చి ఇక్కడ కొనుగోలు చేసిన మరికొన్ని చేపలను ఇదే వ్యాన్‌లో దొంగ చాటుగా రాత్రి వేళలో తరలిస్తూ ఈ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నారు. మత్స్య శాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. బాచేపల్లి వద్ద వ్యాన్ సోదా చేసి వ్యాన్‌లో ఉన్న చేపలను స్వాధీనం చేసుకోవాల్సిన మత్స్యశాఖ అధికారి సిబ్బంది వదిలేయడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు పరిధిలో ఎల్లారెడ్డి నిజాంసాగర్ కలేర్, బాచుపల్లి, పెద్దశంకరంపేట మండలాల్లో ఉన్న గ్రామాల మత్స్యకారులు చేపల వేటను నిషేధించిన దొంగ చాటుగా చేపలను పట్టుకొని అనుకుంటున్నారు. రాష్ట్ర జిల్లా మత్స్య శాఖ అధికారులు చేపల వేట నిషేధంపై సీరియస్‌గా ఉన్నప్పటికీ అధికారులు ముడుపుల ఆశపడి చేపలను కొనుగోలు చేసే మధ్య దళారులతో కుమ్మక్కై చేపల నిషేధా ఆజ్ఞలు తుంగలో తొక్కుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికార యంత్రాంగం స్పందించి చేపలు పట్టే జాలరులపై కొనుగోలు చేసే మధ్య దళారులపై కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం:

శ్రీపతి, మత్స్యశాఖ జిల్లా అధికారులు

బాచుపల్లిలో జరిగిన ఘటన మా దృష్టికి రాలేదు. దీనిపై విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటాం.



నిజాంసాగర్‌లో జాలరులు వేటాడిన చేపలను వ్యాపారస్తులు కొనుగోలు చేసి హైదరాబాద్ తరలిస్తున్న దృశ్యం

నేడు ఐకేపీ సంబరాలు

జుక్కల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఇందిరా క్రాంతి పథకం అధికారంలో నియోజకవర్గం స్థాయి మహిళా సంబరాలు నిర్వహించినట్లు ఐకేపీ ఏపీఎం సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం జుక్కల్ మండల కేంద్రంలో కళ్యాణ మండపం ఫంక్షన్ హాల్‌లో సంబరాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు రానున్నట్లు ఆయన అన్నారు. మహిళ సంబరాల కార్యక్రమానికి సుమారు రెండు వేల మంది మహిళలు పాల్గొంటున్నారని ఆయన సూచించారు.

నేడు నూతన రేషన్‌కార్డుల పంపిణీ

బాన్సువాడ టౌన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాలులో నూతన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి , ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాల్‌రాజ్ చేతుల మీదుగా లబ్దిదారులకు రేషన్‌కార్డులను అందజేయడం జరుగుతుందని , సంబంధిత అధికారులు , లబ్దిదారులు సకాలంలో హాజరుకావాలని ఆమె కోరారు.

వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడిగా పిట్ల శ్రీధర్

బాన్సువాడ టౌన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడిగా బాన్సువాడ మండలం కొయ్యగుట్టకు చెందిన పిట్ల శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో జరిగిన సమావేశంలో సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి కుంచాల ఏడుకొండలు, గౌరవ అధ్యక్షుడు రూపం లోకనాథంలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్‌ను పలువురు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం నూనత అధ్యక్షుడు మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి జాతీయ స్థాయిలో పోరాటం చేసి సాధించేందకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వడ్డెరలు ఐకమత్యంగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని పిలుపునిచ్చారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరల ఉద్యమ చైతన్య యాత్ర నిర్వహిస్తామన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలి

బీర్కూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం యాప్‌లో విధిగా నమోదు చేయాలని ఎంపిడిఓ మహబూబ్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం బీర్కూర్ మండల కేంద్రంలోని పోచారం కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం అధికారులు మార్కింగ్ ఇచ్చారు. అనంతరం ఎంపిడిఓ పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం యాప్‌లో నమోదు చేయాలన్నారు. ప్రస్తుతం నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాల కింద లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి గంగారాం, హౌసింగ్ ఏఈ, తదితరులు ఉన్నారు.

మాచారెడ్డి: మండలంలోని ఇసాయిపేట గ్రామంలో పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్ పథకంలో బాగంగా లబ్దిదారుల వివరాలను శుక్రవారం గ్రామపంచాయితీ కార్యదర్శి ఇంటింటికి వెళ్లి యాప్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్దిదారుల వివరాలతో పాటుగా ప్రస్తుతం కుటుంబం స్థితిగతులు, పరిస్థితులు నమోదు చేస్తున్నామన్నారు.

పంచాయతీ కార్యదర్శుల డేటా వివరాలు నమోదు

ఎల్లారెడ్డి రూరల్, జూలై 18(ఆంధ్రజ్యోతి): పంచాయతీ అడ్వన్మెంట్ ఇండెక్స్ అవార్డుల కోసం ఎల్లారెడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల డేటా వివరాల నమోదు ప్రక్రియను శుక్రవారం డీఎల్‌పీవో సురేందర్ ఆధ్వర్యంలో పకడ్బందీగా నమోదు చేసినట్లు ఎంపీడీవో ప్రకాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యదర్శులకు డేటా ఇంటర్నల్‌పై పవర్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చామన్నారు. గ్రామపంచాయతీల పరిధిలోని వివిధ శాఖలకు సంబంధించి 147 ప్రశ్నలుంటాయని, వాటన్నింటికీ సంబంధించిన సమాచారాన్ని సేకరించి డేటాఎంట్రీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

మోటాట్‌పల్లిలో పాఠశాల పునఃప్రారంభం

భిక్కనూరు, జూలై 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోటాట్‌పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఈవో రాజ్‌గంగారెడ్డి పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012-13లో జీరో ఎన్రోల్‌మెంట్ కారణంగా పాఠశాల మూతపడగా తిరిగి జిల్లా విద్యాధికారి రాజు సహకారంతో ప్రభుత్వానికి విన్నవించగా గ్రామంలో తిరిగి ప్రాథమిక పాఠశాల ప్రారంభమైందన్నారు. ప్రతిఒక్కరు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను అన్నివసతులు, సౌకర్యాలున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా 10మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకోగా వారికి పుస్తకాలను ఎంఈవో అందజేవారు. కాగా పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్, పాఠశాల హెచ్‌ఎం సబితరాణి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



భిక్కనూరు దివ్యాంగుల కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

సదరం సర్టిఫికెట్లు అందించాలి

భిక్కనూరు, జూలై 18(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు అందేలా చూడాలని సెర్ప్ డైరెక్టర్ గోపాల్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దివ్యాంగుల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పరిసరాలను, కేంద్రంలోని పుస్తకాలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు కేంద్రానికి ప్రతిరోజు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని, మండలంలోని పింఛన్లు రాని దివ్యాంగులకు పింఛన్లు వచ్చే విధంగా కృషిచేయాలన్నారు. దివ్యాంగులకు కావాల్సిన పరికరాలను గుర్తించి అందజేయాలన్నారు. కాగా సెర్ప్ డైరెక్టర్‌కు సమాఖ్య సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ మేరకు భిక్కనూరులో ఎంపీడీవోగా పనిచేసిన విషయాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో సురేందర్, డీపీఎం శోభరాణి, ఏపీఎం శ్రీనివాస్, సీసీ, ఎన్‌హెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



మద్నూర్‌లో సభ్యత్వం తీసుకుంటున్న పాత్రికేయులు

టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు ప్రారంభం

మద్నూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : మండలానికి చెందిన పాత్రికేయులు తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులో సభ్యత్వాన్ని తీసుకున్నారు. శుక్రవారం జిల్లా టీయూడబ్ల్యూజే ప్రచార కార్యదర్శి గంగాధర్ మండల కేంద్రంలోని పాత్రికేయులతో మాట్లాడి సభ్యత్వాన్ని నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులో సభ్యత్వం తీసుకున్న పాత్రికేయులు మరి ఇతర యూనియన్‌లో సభ్యత్వం తీసుకోరాదన్నారు. 2014 తరువాత సభ్యత్వం ఉన్నవారు హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు.

భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయండి



సబ్ కలెక్టర్‌కు వివరిస్తున్న దృశ్యం

నిజాంసాగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఎత్తి పోతల పథకంలో భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 38 లక్షల రూపాయలు నష్టపోయారని వాటిని అందించాలని వడ్డేపల్లి జక్కాపూర్ గ్రామాల రైతులు శుక్రవారం డిమాండ్ చేశారు నాగమడుగు ఎత్తిపోతల పథకం ద్వారా వేయనున్న పైప్‌లైన్లు భూ నిర్వాసితులతో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు ఎకరా ఒక్కంటికి 17 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని ఆమె అన్నారు. భూములు కోల్పోయిన 12 మంది రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. నాగమడుగు ఎత్తిపోతల పథకం ద్వారా తొమ్మిది కిలోమీటర్ల దూరం చేపడుతున్న పైప్‌లైన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ఒకేసారి నష్ట పరిహారం చెల్లించాలని రైతు నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి సబ్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. మల్లూరు జక్కాపూర్ మాగి గోర్గల్ గ్రామాల రైతులకు అదనంగా లిఫ్ట్ ప్రాజెక్టు చేసి 2593 ఎకరాలకు సాగునీరు అందించాలని భూములు కోల్పోయిన రైతులకు మొదటి దశలోనే 30లక్షల రూపాయల చొప్పున ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నాన్ కమాండ్ ఏరియాలోని మల్లూరు, వడ్డేపల్లి. గోర్గల్ మాగి గ్రామాలకు సాగునీరు అందించేందుకు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయించాలని రైతులు సబ్ కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో భూములు కోల్పోయిన రైతులతో పాటు అయితే నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, జక్కాపూర్, వడ్డేపల్లి గ్రామాల నాయకులు హనుమంత్ రెడ్డి, మచ్చ రవీందర్, ప్రజా పండరి, సాయి రెడ్డి తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక కష్టాలు

(5వ పేజీ తరువాయి)

నిజాంసాగర్‌కు రూ.4,000ల వరకు ట్రాక్టర్ నిర్వాహకులు చార్జీలు వసూలు చేస్తున్నారు. ట్రాన్స్‌ఫోర్టుతో పాటు ఇసుక లోడింగ్ కోసం కూలీలను కలుపుకుని ఈ మొత్తాన్ని లబ్ధిదారుల నుంచి ట్రాక్టర్ నిర్వాహకులు తీసుకుంటున్నారు. బయట మార్కెట్‌లోని టన్ను ఇసుక 2,000ల వరకు ఉందని అయితే చార్జీలకే రూ.3 వేల వరకు అవుతుండడంతో లబ్ధిదారులు ఇసుక తీసుకెళ్లడంలో ఇబ్బందులు పడుతున్నారు.

కామారెడ్డి, ఎల్లారెడ్డిలో ఇసుక కొరత

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక కష్టాలు ఎదురవుతున్నాయి. ఈ ప్రాంతాల్లో ఇసుక కొరత నివారణకు అధికారులు అమలు చేస్తున్న ఉచిత పథకం ఆశించిన మేర లబ్ధిదారులకు ఉపయోగపడడం లేదు. వాగులు, వంకల్లో ఇసుక లభించడం లేదు. ఒకవేళ దొరికినా అది నాణ్యతగా ఉండడం లేదు. వాగు ఇసుకలో మట్టి ఎక్కువగా కలుస్తుండడంతో లబ్ధిదారులు దానిని తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తెచ్చుకునేందుకు లబ్ధిదారులు పర్మిట్లు ఇస్తున్నా ప్రయోజనం లేకుండా పోతోంది. కొన్ని ప్రాంతాల్లో వాగులు ఉన్నా అక్కడ ఇసుక దొరకడం లేదు. దీంతో లబ్ధిదారులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. దీనిని అదునుగా భావిస్తున్న కొందరు ప్రైవేట్ వ్యాపారులు ఇసుక ధరను అమాంతంగా పెంచేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఇసుక టన్నుకు రూ.2500ల నుంచి రూ.5వేల వరకు పలుకుతోంది. ప్రాంతాన్ని బట్టి ఇసుక ట్రాన్స్‌పోర్టు చార్జీలను వసూళ్లు చేస్తున్నారు. ఇసుక ధర బాగా పెరిగిపోవడంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి ఇసుక తెచ్చుకునేందుకు లోడింగ్, ట్రాన్స్‌పోర్టు, అన్‌లోడింగ్‌కు అయ్యే ఖర్చులు తడిసి మోపేడు అవుతున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రైవేట్‌గానే ఇసుకను కొనుగోలు చేస్తున్నాం

● సిద్ధిరాములు, సిద్ధిరామేశ్వర్‌నగర్

ఇందిరమ్మ ఇళ్లు మంజూరై ఇళ్ల నిర్మాణం చేపడుతున్నా ప్రస్తుతం ఇంటి నిర్మాణం బేస్మిట్ లెవల్ వరకు వచ్చింది. ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని చెబుతోంది. కానీ ఇప్పటి వరకు ఉచిత ఇసుక రాలేదు. స్థానిక వాగుల్లో ఇసుక లేకపోవడంతో పర్మిషన్ తీసుకోలేదు. పంచాయతీ సెక్రెటరీని సంప్రదిస్తే ఉచితంగా ఇసుక ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని కూడెల్లి వాగు నుంచి తెచ్చుకోవాలని సూచించారు. కానీ ట్రాన్స్‌పోర్టు చార్జీలు సుమారు రూ.4వేల వరకు అవుతోంది. ప్రైవేట్ గానే ఇసుక కొనుగోలు చేసి ఇంటి నిర్మాణానికి ఉపయోగిస్తున్నాం. ప్రైవేట్ వ్యాపారులు టన్నుకు రూ.3 వేల వరకు తీసుకుంటున్నారు.

స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలుచుకోవాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కామారెడ్డి టౌన్, జూలై 18(ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక ఎన్నికల్లో మెజార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను భారీగా గెలుచుకోవాలని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. హడావిడిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ మరోసారి దొంగ నాటకానికి తెర లేపారని అన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన తర్వాత ఆర్డినెన్స్ చేసినా చెల్లదని మేధావులు చెబుతున్నా పట్టించుకోకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో మాట్లాడించారని ఇప్పుడు ఆ హామీనే మర్చిపోయారని తెలిపారు. సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికలు ఒకేసారి పెట్టినా వేర్వేరుగా పెట్టినా సిద్ధంగా ఉండాలని తెలిపారు. నాయకులు గ్రామాల వారీగా, మండలాల వారీగా కార్యకర్తలను సమాయత్తం చేయాలని సూచించారు. ఎన్నికల్లో కల్యాణలక్ష్మీ, తులం బంగారం, పెన్షన్ రూ.4 వేలు పెంచి ఇస్తామని చెప్పి మోసం చేసిన విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్నా స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని కోర్టు మొట్టికాయలు వేస్తే ఎన్నికలు హడావిడిగా నిర్వహించడానికి సిద్ధమైందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీలు మినుకూరి రాంరెడ్డి, గోపిగౌడ్, పార్టీ అధికార ప్రతినిధులు శ్రీనివాస్‌గౌడ్, బలవంతరావు, పార్టీ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్‌రెడ్డి, రాంచంద్రం, గంద్ర మధుసూదన్‌రావు, సీనియర్ నాయకులు జూకంటి మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ నల్లవెల్లి అశోక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కుంబాల రవియాదవ్, మాజీ కౌన్సిలర్‌లు పిట్ల వేణుగోపాల్, హఫీజ్, గెరిగంటి లక్ష్మీనారాయణ, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ ప్రారంభించాలి

లింగంపేట, జులై 18 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో గత మూడు సంత్సరాలుగా ఆధార్ కేంద్రం లేక విద్యార్థులు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండలంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని బీజేపీ మండల పారీ అధ్యక్షుడు క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.. గత రెండు సంవత్సరాలుగా ఆధార్ కేంద్రం లేక మండల ప్రజలు ఎల్లారెడ్డి, కామారెడ్డి, తాడ్వాయి మండలాలకు వెళ్లుతున్నారని ప్రభుత్వం ప్రతీ పనికి ఆధార్ తప్పని సరి కావడంతో ఆధార్ లేనిదే ఎలాంటి పని జరగడం లేదని దీంతో మండల ప్రజలు నెలల కొలది ఇతర మండలాలకు తిరగవలసి వస్తుందని మండలంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి మండల ప్రజల కష్టాలు తీర్చాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా మాజి అధ్యక్షుడు మురళి, రాంచందర్, శ్రీకాంత్, సుభాష్, అనిల్, అల్లూరిలతో పాటు నాయకులు ఉన్నారు.

గ్రామాల్లో పరిశుభ్రతపై అవగాహన

రాజంపేట, జూలై 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని శివాయిపల్లి, పొందుర్తి గ్రామాలల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా పరిశుభ్రతపై అవగాహన కల్పించినట్లు ఎంపీడీఓ బాలకృష్ణ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపరిశీలించి లబ్దిదారులకు పలుసూచనలు చేయడంతో పాటు,నర్సరీలలో మొక్కలను పరిశీలించి సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అపర్ణ, ఎంపీఓ రఘురాం, పంచాయతీ కార్యదర్శులు అరుణ్‌కుమార్, రాజు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేటలో సీసీ రోడ్డు ప్రారంభం

లింగంపేట, జులై 18 (ఆంధ్రజ్యోతి) :మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం నుంచి పోస్టాపీసు వరకు రూ.కోటితో సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్ నాయకత్వంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుతున్నాయని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు అబ్బుల్ వాహబ్, కౌడ రవి, అశోక్, ఎల్లమయ్య, సాయికుమార్, ఏదుల్, బాలకిషన్, భాస్కర్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, కిరణ్, నాయకులు ఉన్నారు.



వర్షాలు కురువాలని దేవాలయాలకు వెళ్తున్న గ్రామస్థులు

వర్షాలు కురువాలని పూజలు

రాజంపేట, జూలై 18(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహిళలు పూజలు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్దిరోజుల నుండి వర్షాలు పడకపోవడంతో వేసిన పంటలు ఎండు ముఖం పడుతున్నాయని వర్షాలు పడాలని గ్రామంలోని దేవాలయాలలో బిందెలతో నీళ్లు తీసుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని శివలింగానికి పూజలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీను,రాము, నర్సింలు,భానురమేష్, గిరిబాబు,లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బీర్కూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో దోమలు, ఈగలు, విషకీటకలు ప్రబలే ప్రమాదం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుకోవాలనీ వైద్యాధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం బీర్కూర్, చించొల్లి తదితర గ్రామాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, వైద్యాధికారులు గ్రామాల్లో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ నిల్వ ఉన్న నీటిని పారవేయించారు. ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కూలర్లు, టైర్లు, గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వ వల్ల దోమలు వృద్ధి చెందుతాయని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ఆయిల్ బాల్స్ సిద్ధం చేసి నీటి నిల్వలు ఉన్న చోట వేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పిచ్చి మొక్కలు తొలగించాలని జీపి సిబ్బందికి ఎంపిడిఓ మహబూబ్ ఆదేశించారు.

కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు సర్వే

మద్నూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : గత కొన్ని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న కేంద్రీయ విద్యాలయం మండల కేంద్రంలో ఏర్పాటు కోసం జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కృషి చేయడంతో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మండల కేంద్రంలోని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ఖాళీ స్థలంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయటానికి స్థలాన్ని స్థానిక తహసీల్దార్ ముజీబ్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఇటీవల కేంద్రీయ విద్యాలయం సహాయ కమిషనర్ మంజునాథ్ పరిశీలించిన అనంతరం జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు ఖాళీ స్థలాన్ని పరిశీలించి అధికారులకు నివేదిక పంపించడంతో స్థానిక తహసీల్దార్ ఖాళీ స్థలాన్ని సర్వే చేయించారు. మండల కేంద్రానికి బస్టాండ్ ప్రాంతంలో గ్రామానికి మధ్యలో నాలుగు ఎకరాల స్థలంలో ఉందని ఆ స్థలంలోనే కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు జరిగినట్లయితే మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి విద్యార్థులు ఇక్కడ చదువుకోవడానికి వస్తారని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీంతో మండల కేంద్రం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



మద్నూర్‌లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థలాన్ని సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలి

● డీఎల్‌పీవో శ్రీనివాస్

దోమకొండ, జూలై 18(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీకి సంబంధించి రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని డీఎల్‌పీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం దోమకొండ గ్రామపంచాయతీని డీఎల్‌పీవో ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. గ్రామపంచాయతీ నుండి జారీచేసే పత్రాలకు సంబంధించి ప్రతిది ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఉంచాలన్నారు. గ్రామంలో వర్షాకాలం దృష్ట్యా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, మురికికాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ప్రతిఒక్కరు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకునే విధంగా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి ఉన్నారు.

ఎరువులను అధిక ధరలకు విక్రయించొద్దు

సదాశివనగర్, జూలై 18(ఆంధ్రజ్యోతి): ఎరువులు విత్తనాలు, పురుగుల మందుల దుకాణంలో ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా అమ్మకూడదని మండల వ్యవసాయాధికారి ప్రజాపతి అన్నారు. శుక్రవారం మండలంలోని పద్మాజీవాడి, సదాశివనగర్, అడ్లూర్ ఎల్లారెడ్డి తదితర గ్రామాల్లోని 13 దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రతి దుకాణంలో నిలువ సూచిక బోర్డు, వస్తువు ధర, తయారు చేసిన తేది, బోర్డుపై వినియోగదారులు చూసుకునే విధంగా తప్పకుండా ఏర్పాటు చేయాలని తెలిపారు. గడువు ముగిసిన పురుగు మందులు కానీ విత్తనాలు కానీ విక్రయించినట్లు ఎవరైనా ఫిర్యాదు చేసిన అట్టి దుకాణంలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారి లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఖరీదు చేసిన వస్తువుకు తప్పకుండా బిల్లు ఇచ్చే విధంగా దుకాణదారుడు చూడాలని, బిల్లు తీసుకోవడం రైతు బాధ్యతగా బావించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ సహజ వ్యవసాయ పథకం రైతుల ఎంపిక

మద్నూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : మద్నూర్ రైతు వేదికలో ఎన్‌ఎంఎన్‌ఎఫ్ పథకం కింద రైతులను ఎంపిక చేశామని మద్నూర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి సౌమ్య తెలిపారు. ఎన్‌ఎంఎన్‌ఎఫ్ ఎంపికైన రైతులు సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం కోసం రైతులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఇందులో ఎంపికైన రైతులు తమ పరిధిలోని రైతులకు సహజ వ్యవసాయంపై అవగాహన కల్పించడంతో పాటు సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, ఆహార భద్రతను మెరుగుపరచడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, ఈ పథకం ద్వారా, రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులు ఉపయోగించకుండా, సహజ పద్ధతులతో వ్యవసాయం చేసేలా ప్రోత్సహించబడతారని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా జాతీయ సహజ వ్యవసాయ మిషన్ పథకానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

ఎర్రాపహాడ్ బాల వికాస కమిటీ ఎన్నిక

తాడ్వాయి, జూలై 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రపాడు గ్రామ బాలవికాస నూతన కమిటీని ఎన్నుకున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఏనుగు మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కమిటీ గ్రామ కమిటీ వీడీసీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఎన్నికైన సభ్యులు బాల వికాస అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం జనరల్ సెక్రటరీ గైని రాజలింగం, బాలవికాస్ కమిటీ అధ్యక్షులుగా బొక్క రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు గుజిగే నర్సయ్య, కార్యదర్శి చిలుకూరి చిన్న గంగారెడ్డి, కోశాధికారి అంబీర్ శ్రీధర్ రావు, డైరెక్టర్లు బద్ధం అమృత్ రెడ్డి, దేవిరెడ్డి భగవ్వ, బొక్క జగన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న దృశ్యం

సీసీ కెమెరాల ఏర్పాటు

గాంధారి, జూలై 18(ఆంధ్రజ్యోతి):గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎస్ఐ ఆంజనేయులు మసీదు సభ్యులకు సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకుంటే రక్షణగా ఉంటాయని సూచించడంతో కమిటీ సభ్యులు ముందుకువచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. దీంతో ఎస్ఐ కమిటీ సభ్యులతో ప్రారంభించారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ విధంగా ముందుకు వచ్చి సీసీకెమెరాల ఏర్పాటుచేసుకుంటే ఒక్క కెమెరా వందమందితో సమానమని పేర్కొన్నారు. ఇప్పటికే గాంధారిమండలంలోని చాలా గ్రామాలలో సీసీకెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి స్వచ్చందంగా ఏర్పాటుచేసుకుంటున్నారని పేర్కొన్నారు. సీసీకెమెరాలను ఏర్పాటుచేసినందుకు కమిటి సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ముస్తాఫ, మదర్,నయిం, గౌస్ తదితరులు ఉన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ కార్యదర్శిగా శ్రీనివాస్‌నాయక్

గాంధారి, జూలై 18(ఆంధ్రజ్యోతి): లంబాడా హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్రకార్యదర్శి శ్రీనివాస్‌నాయక్‌ని ఎన్నుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో గిరిజన కార్పోరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్ అధ్యక్షతన నియామక పత్రాన్ని అందించినట్లు శ్రీనివాస్‌నాయక్ పేర్కొన్నారు.తనపై నమ్మకం ఉంచి ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్రకార్యదర్శిగా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేష్‌నాయక్,బద్రినాయక్ తదితరులు పాల్గొన్నారు.

టీయూ ఫలితాల్లో..

సాందీపని కళాశాల విద్యార్థుల ప్రతిభ

కామారెడ్డి టౌన్, జూలై 18(ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో సాందీపని డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభకనబరిచినట్లు కళాశాల డైరెక్టర్‌లు హరిస్మరణ్‌రెడ్డి,బాలాజీ రావులు తెలిపారు.బీఎస్‌సీ ఎంఎస్‌టీడీఎస్ గ్రూప్‌కు చెందిన భానురేఖ 9.74సీజీపీఏ, అక్షయ 9.5 సీజీపీఏ, బీకామ్ బిజినెస్ అనలెటిక్స్‌కు చెందిన కేహారిక 9.61 సీజీపీఏ మార్కులను సాధించి యూనివర్సిటీ టాపర్లుగా నిలిచారని తెలిపారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబా, అకాడమిక్ ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ తదితరులు అభినందించారు.



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

దర్శన్ - సూపర్‌మెన్
ప్రియా 70 - ఓ బామ అయ్యేరామ
ప్రియా 35 - కుబేర

బాన్సువాడ

మహేశ్వరి - ఓ భామ అయ్యో రామ
వెంకటేశ్వర - మై బేబీ



చికెన్ ధరలు

రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

